
పరామర్శిస్తున్న పన్నాల హరీష్‌రెడ్డి తదితరులు

కూన శ్రీశైలంగౌడ్‌కు పరామర్శ

కూకట్‌పల్లి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌పై జరిగిన భౌతిక దాడిని ఖండిస్తూ గురువారం మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి ఆయన నివాసంలో పరామర్శించారు. ఈ సందర్భంగా హరీష్‌రెడ్డి మాట్లాడుతూ... అధికార బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నేతలు ప్రజాస్వామ్యాన్ని మర్చిపోయి ప్రవర్తిస్తున్నారని అధికార బలంతో ఓటర్లను ప్రభావితం చేస్తూ దాడులు చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్‌కె శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ సీహెచ్ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జంగ్ తెలంగాణ 2023

మహిళా అధ్యక్షురాళ్లతో సమావేశం

కూకట్‌పల్లి: టీపీసీసీ అధికార ప్రతినిధి సభ్యులు డా. సత్యం శ్రీరంగం కార్యాలయంలో గురువారం మహిళా బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. పొన్నం అంజలిగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సత్యం శ్రీరంగం, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డిలు అంజలిగౌడ్‌కు శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహిళా, డివిజన్ అధ్యక్షురాళ్లు జ్యోతి, రమాదేవి, కృష్ణవేణి, రేణుక, విజయలక్ష్మీ, రాధ, భారతమ్మ, బోజమమ, మారుతీ, రజిత తదితరులు పాల్గొన్నారు.


మహిళా, డివిజన్ అధ్యక్షురాళ్లతో సమావేశమైన సత్యం శ్రీరంగం తదితరులు

ఎమ్మెల్యే గాంధీని మూడోసారి గెలిపించుకోవాలి

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్


మహిళా నాయకులతో సమావేశంలో పాల్గొన్న ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో గురువారం బీఆర్‌ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, ముఖ్య మహిళా కార్యకర్తలతో సమావేశమై ఎన్నికల కార్యాలచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని మూడోసారి గెలిపించుకోవటానికి మనందరం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి వివరించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో వంద కోట్లకు పైగా నిధులతో రహదారులు, డ్రైనేజీలు, త్రాగు నీరు, వరద కాలువలు, కమ్యూనిటీహాళ్లు వంటి విస్తృతమైన మౌలిక వసతులు కల్పించుకున్నామని గుర్తు చేశారు. మహిళా కార్యకర్తలందరూ ఇక ముందు కూడా ఇదే విధంగా పనిచేసి అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సమ్మారెడ్డి, పాండుగౌడ్, పోశెట్టి గౌడ్, మహిళా నాయకురాళ్లు రాజ్యలక్ష్మి, మధులత, స్వరూపా, లావణ్య, మంజుల, పుట్టం దేవి, ఎ. స్వరూపా, స్వప్న, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఎమ్మెల్యే కృష్ణారావును గెలిపించాలి

కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ఏవీబీ పురం కాలనీలో గురువారం కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే కృష్ణారావు సహకారంతో కూకట్‌పల్లిలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. అదే విధంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక పథకాల ద్వారా లబ్ది చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వాసుదేవరావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, కాలనీ అధ్యక్షుడు ధారాసింగ్, బీఆర్‌ఎస్ కమిటీ అధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.


కూకట్‌పల్లి డివిజన్‌లోని ఏవీబీ పురం కాలనీలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ జూపల్లి

ఫతేనగర్, బాలానగర్ డివిజన్లలో జోరుగా ప్రచారం

బాలానగర్: కూకట్‌పల్లి డివిజన్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా మూడోసారి బరిలోకి దిగిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ముందుగా భరత్ నగర్‌లోని హరిహర క్షేత్రంలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు మించిన బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి వారిలో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. బీఆర్‌ఎస్‌కే మళ్లీ పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కంచి భిక్షపతి, దత్తరావు, సుదర్శన్ రెడ్డి, శశి, సత్యం, బస్వరాజు రవి, స్వామి, నాగేందర్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ డివిజన్‌లో...

బాలానగర్‌లో డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ముందుగా ఫిరోజ్‌గూడలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నిలక ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. 10 సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఫతేనగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్


బాలానగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కేపీహెచ్‌బీ డివిజన్‌లో రూ.కోట్లతో అభివృద్ధి

- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు గురువారం ధర్మారెడ్డి కాలనీలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పదేళ్ల కాలంలో వేల కోట్ల రూపాయల నిధులతో కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు. ఎటువంటి లోటు లేకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు. అదే విధంగా పార్కులు, ఓపెన్ జిమ్‌లు, మహిళలకు శిక్షణా తరగతులు అందించి వారికి ఉపాధి మార్గాన్ని చూపించిన ఘనత ఎమ్మెల్యే కృష్ణారావుకే దక్కుతుందన్నారు. జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి వివరించి తిరిగి ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును గెలపించుకుంటామన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, కట్టా నర్సింగరావు, నాయకులు, మహిళలు, ధర్మారెడ్డి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.


కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ధర్మారెడ్డి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, తదితరులు

పథకాలతో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం



కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే



మాట ఇస్తే తప్పను

నా బలం, బలహీనత అంతా ప్రజలే..

- రాజకీయాలలో సక్సెస్ అయిన కాకున్న మాటే నాకు ముఖ్యం
- ఆశీర్వదించి మూడోసారి గెలిపించాలని అభ్యర్థన
- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- బూత్‌స్థాయి కార్యకర్తల సమావేశంలో నేతలకు సూచనలు

ఓల్డ్ బోయిన్‌పల్లి: రాజకీయాలలో సక్సెస్ అయిన కాకపోయిన ఇచ్చిన మాట మీద నిలబడటమే తన నైజమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ స్వర్ణధామనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌తో కలసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఓల్డ్ బోయిన్‌పల్లి చౌరస్తాలో ఎన్నికల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మల్లికార్జుననగర్‌లోని భాగ్యశ్రీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రజలు 2014కు ముందు తీవ్ర సమస్యలతో ఇబ్బందులు పడేవారన్నారు. అలాంటి పరిస్థితిలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టించానన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ సహకారంతో ఈరోజు ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు.


బూత్ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మరో లక్ష డబుల్ 'ఇళ్లు'కట్టించాలని కోరిన వెంటనే మేనిఫెస్టోలో పట్టారు..

ప్రజలకు మరో లక్ష డబుల్ బెడ్‌రూమ్‌లు కట్టించాలని కోరిన వేంటనే మాట ఇచ్చిన మంత్రి కేటీఆర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టించిన ఘనత కూడా మనదేనని తెలిపారు. ఆరోగ్య శ్రీ రూ.15 లక్షలకు పెంచడం, నిరుపేద ఆడపిల్లకు రూ.3వేలు ఇచ్చే స్కీంను తీసుకోస్తున్న విషయం ఎంతగొప్పదన్నారు. కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, డబుల్ బెడ్‌రూమ్‌లు, దళిత బంధు, రైతు బంధు, వికలాంగుల పెన్షన్ వంటి ఎన్నో పథకాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిన రాష్ట్రం మన తెలంగాణ అని కొనియాడారు. కేజీ నుంచి పీజీ విద్యను అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న రాష్ట్రం మనదేనని గుర్తు చేశారు. ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ కృషి ఫలితమేనని చెప్పారు.

కర్ణాటకలో రైతులు కరెంట్ కష్టాలతో అల్లాడుతున్నారు..

ఎన్నికలు వచ్చాయని కాంగ్రెస్, బీజేపీ నాయకులు కల్లిబొల్లి మాటలను చెప్పి మోసం చేయాలని చూస్తున్నారని... ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. లాక్‌డౌన్‌లో ప్రతి ఇంటికి బియ్యం పంచి ఆదుకున్న రోజు కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కర్ణాటకలో కాంగ్రెస్ లేనిపోని హామీలు ఇచ్చి ఈ రోజు అధికారంలోకి వచ్చి ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. అక్కడి రైతులు, ప్రజలు కరెంట్ కష్టాలతో అల్లాడుతున్నారని తెలిపారు. ఇలాంటి కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డి ఎంపీగా ఏ ఒక్క రోజు ప్రజా సమస్యల కోసం పని చేశారా? అని ప్రశ్నించారు. అసలు ఆయన ప్రజలకు కనిపించిన దాఖలాలు ఉన్నాయా? సభకు వచ్చిన వారిని అడిగారు.

కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మితే అధోగతి పాలే...

పొరపాటున కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి అధికారం కట్టబెడితే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి జిమ్మిక్కులు చేయాలని చూస్తున్న ఆ పార్టీలకు ఓటుతో సమాధానం చెప్పాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణలో ఎలాంటి మత కలహాలకు తావు లేకుండా పాలిస్తోందన్నారు. శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రజలు ప్రశాంతగా జీవించేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ నగరంలో పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్నారు. అందుకు సాక్ష్యం అతిపెద్ద కంపనీ రావడమే నిదర్శనమని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో ఉన్న ప్రతి ఒక్కరూ తెలంగాణ బిడ్డలేనని అన్నారు. ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకుని చూసుకునే బాధ్యత తమదేనన్నారు. కారు గుర్తుకు ఓటు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు.

అరుదైన శస్త్రచికిత్స చేసిన అమోర్ ఆస్పత్రి వైద్యులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని అమోర్ ఆస్పత్రి వైద్యులు ఓ రోగికి విజయవంతంగా అరుదైన శస్త్రచికిత్స చేశారు. హైదరాబాద్ నగరానికి చెందిన 68 ఏళ్ల మహిళకు మధుమేహం లేదు. రక్తపోటు ఎక్కువగా లేదు. అయినా తీవ్రమైన సమస్యతో బాధపడుతోంది. తల తిగడం, స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపించటంతో అమోర్ ఆస్పత్రి వైద్యులను సంప్రదించారు. ఈ సందర్భంగా చికిత్సకు సంబంధించిన వివరాలను అమోర్ ఆస్పత్రి కన్సల్టెంట్ ఇంటర్వెన్షల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఇమ్రాన్ ఉల్‌హక్ వివరించారు.



చికిత్స అనంతరం కోలుకున్న రోగితో అమోర్ ఆస్పత్రి వైద్యులు

- వైద్య పరీక్షల అనంతరం ఆమె గుండె రక్తనాళాల్లో బ్లాక్ త్రీవంగా ఉండటంతో నిద్రపోతున్నప్పుడు హృదయ స్పందన రేటు నిమిషానికి 18 నుంచి 20 సార్లకు పడిపోతోందని తెలుసుకున్నామన్నారు. దీంతో ఆమెకు ఏ నిమిషంలోనైనా కార్డియాక్ అరెస్టు కూడా కావచ్చని, యాంజియోగ్రామ్ చేసి చూడగా ఎడమవైపు కిందకు వెళ్లే ప్రధాన రక్తనాళం ప్రాంతం గట్టిగా ఉన్నట్లు కనిపించిందన్నారు. రక్త ప్రవాహం మాత్రం సాధారణంగా ఉందన్నారు. ముందు ఆమె హృదయ స్పందన రేటును సరిచేయడానికి పర్మనెంట్ పేస్‌మేకర్ అమర్చామని తెలిపారు. అత్యాధునిక పరికరాల సహాయంతో రక్తనాళాన్ని సాధారణ స్థితికి తీసుకొచ్చామని తెలిపారు. మరోసారి కాల్షియం వల్ల అది గట్టిపడిపోకుండా ఉండేందుకు ఒక స్టంట్ కూడా వేశామన్నారు. దీంతో రోగి పూర్తిగా కోలుకున్నారని తెలిపారు. రెండురోజులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం డిశ్చార్జ్ చేశామని పేర్కొన్నారు.

అనారోగ్యంతో హాస్టల్‌లోనే మహిళ మృతి

భాగ్యనగర్‌కాలనీ: అనారోగ్య సమస్యతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నెల్లూరు జిల్లా ఇంజమూరు గ్రామానికి చెందిన హాసిని ప్రియ అంగ (33) కేపీహెచ్‌బీ 9వ ఫేజు పీజీ హాస్టల్‌లో ఉంటూ ఉద్యోగం కోసం వెతుకుతోంది. కొన్ని రోజులుగా ఆర్థిక సమస్యలతో బాధపడుతోంది. హాస్టల్ యజమాని హాసిని ఆరోగ్యం బాగోలేదని హాస్టల్ నుంచి తీసుకెళ్లాలని చెప్పడంతో మృతురాలి స్నేహితురాలైన నిషిత హాస్టల్‌కి వచ్చి రోడ్డు నం.5లోని మరో హాస్టల్‌లో చేర్పించింది. ఆరోగ్యం క్షీణించటంతో హాస్టల్‌లోనే మృతి చెందింది. సమాచారం అందుకున్న కేపీహెచ్‌బీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవాలి

కూకట్‌పల్లి: బెంగుళూరులో అక్టోబర్ 12 నుంచి 15వ తేదీల మధ్య జరిగిన జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ 90 కేజీల విభాగం పోటీల్లో మూసాపేటకు చెందిన ప్రదీప్‌యాదవ్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ... 21 రాష్ట్రాల నుంచి వచ్చిన యువకుల్లో ప్రదీప్ యాదవ్‌కు ద్వితీయ బహుమతి రావటం చాలా సంతోషకరమైన విషయమన్నారు. భవిష్యత్‌లో మరింతగా రాణించి అంతర్జాతీయ స్థాయిలో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.


వెయిట్ లిఫ్టింగ్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిన ప్రదీప్‌యాదవ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే

అమ్మవారి చీరల వేలం

మూసాపేట: ఆంజనేయనగర్ కాలనీలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద అమ్మవారి చీరలు వేలం వేశారు. ఈ వేలం పాటలో మొత్తం 7లక్షల 42వేల 110 రూపాయల ధర పలికాయని కమిటీ చైర్మన్ పాండుగౌడ్ తెలిపారు. నవరాత్రుల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా నవరాత్రుల్లో అమ్మవారికి ధరింపజేసిన తొమ్మిది రకాల చీరలను వేలం వేశామన్నారు. అందులో ఒక చీర ధర ఏకంగా 2 లక్షల 55 వేల 555 రూపాయలకు పలికిందని తెలిపారు. ఈ చీరను ధర్మపురి దొరవారు దక్కించుకున్నారని పేర్కొన్నారు.


ఆంజనేయనగర్‌కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మవారి చీరలను వేలం వేసిన కమిటీ సభ్యులు

కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

బాలానగర్: జేఎన్‌టీయూ క్యాంపస్‌లోని కళాశాల క్రీడా విభాగం ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ స్పోర్ట్స్ బోర్డు వారు హైదరాబాద్‌లో కబడ్డీ సౌత్ జోన్ పురుషుల ఇంటర్‌జోన్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఎంపిక సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ఈ సెలక్షన్‌లో వివిధ కళాశాలలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా. ఎన్ఎస్ దిలీప్ పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 9 నుంచి 13వ తేదీల్లో జరిగే సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో జేఎన్‌టీయూ తరపున పోటీలో పాల్గొంటారని కళాశాల స్పోర్ట్స్ కోచ్ అశోక్ తెలిపారు.

నేటి నుంచి మూసాపేటలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం

మూసాపేట: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు మద్దతుగా మూసాపేట డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ ఎన్నికల ప్రచారం శుక్రవారం నుంచి ప్రారంభించనున్నారు. ఉదయం 8.45 గంటలకు జనతానగర్‌లో ప్రచారం ప్రారంభిమవుతుందని మూసాపేట అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రచారం కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సాయిబాబాకు బంగారు కిరీటం బహూకరణ

ఆల్విన్‌కాలనీ: ఎన్‌టీఆర్ నగర్‌లోని శ్రీ షిరిడీ సాయిబాబాకు కూకట్‌పల్లికి చెందిన పి. మోహనాచారి, శైలజ దంపతులు గురువారం బంగారు కిరీటం బహూకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ మోహనాచారి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించారు. అనంతరం మోహనాచారి కుమారులు సుమంత్, సుశాంత్‌లతో కలిసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు శివకృష్ణశర్మ, వాసుదేవరావు, పోశెట్టి గౌడ్, పద్మయ్యగౌడ్, రాజలక్ష్మి, మధులత, మంజుల, స్వరూప రాణి, కృష్ణవేణి, సురేఖ, దేవి, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.


కిరీటధారణ చేస్తున్న మోహనాచారి కుటుంబ సభ్యులు


ఆల్విన్‌కాలనీ శ్రీషిరిడి సాయిబాబాకు బంగారు కిరీటం అందజేసిన భక్తులతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్